

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 15 మార్చి 2026 పేజీలు 11


# తొలి రోజు 'పది' పరీక్షలు ప్రశాంతం

## 99.31 శాతం హాజరు, 364మంది గైర్హాజరు

## మాస్ కాపియింగ్‌కు పాల్పడకుండా చర్యలు



పరీక్ష కేంద్రంవద్ద విద్యార్థులను చెక్ చేసి హాల్లోకి పంపిస్తున్న అధికారులు

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 14) :** పదో తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు శనివారం ప్రశాంతగా జరిగాయి. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరిగాయి. విద్యార్థులు గంట ముందే పరీక్ష సెంటరకు చేరుకున్నారు. కేంద్రాలకు విద్యార్థుల తల్లిదండ్రులు రావడంతో కేంద్రాల వద్ద సందడి నెలకొంది. అధికారులు విద్యార్థులను చెక్ చేసి పరీక్ష హాల్లోకి అనుమతించారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష హాల్లోకి అనుమతించలేదు. పరీక్ష సెంటర్లను కేటగిరీల వారీగా ఏర్పాటు చేశారు. కేటగిరి–ఎ 47, కేటగిరి–బి 201, కేటగిరి–సి 7 సెంటర్లు ఉన్నాయి. 255 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు 52,851 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 52,487 మంది విద్యార్థులు (99.31) హాజరయ్యారు. 364 మంది విద్యార్థులు వివిధ కారణాలతో పరీక్షలకు హాజరు కాలేక పోయారు. అలాగే 102 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 80(78.43) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. జిల్లాలో 10 రూట్లను గుర్తించి, 37 స్టోరేజీ పాయింట్లను ఏర్పాట్లు చేశారు. పరీక్షల్లో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు 17 ప్లయింగ్ స్క్వాడ్లను, వాటితో పాటు

మిగతా 3లో



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



# మేడ్చల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలకు 99.76శాతం హాజరు

- పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ: డీఈఓ ఐ. విజయకుమారి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 14):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నిర్వహిస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారిణి (డీఈఓ) ఐ. విజయకుమారి తెలిపారు. శనివారం నిర్వహించిన పరీక్షలకు జిల్లాలోని 237 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు భారీగా హాజరయ్యారని చెప్పారు. రెగ్యులర్ విభాగంలో మొత్తం 48,862 మంది విద్యార్థులకు పరీక్షలు కేటాయించగా, అందులో 48,745 మంది హాజరై 99.76 శాతం హాజరు నమోదైంది. 117 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రైవేట్ అభ్యర్థుల విభాగంలో 85 మందికి పరీక్షలు కేటాయించగా, 66 మంది హాజరయ్యారు. 19 మంది గైర్హాజరుకావడంతో 77.64 శాతం హాజరు నమోదైంది. మండలాల వారీగా కీసర మండలంలో అత్యధికంగా 99.96 శాతం హాజరు నమోదైంది. షామీర్‌పేట మండలంలో 99.93 శాతం, మల్కాజిగిరి మండలంలో 99.84 శాతం, కుకట్‌పల్లి మండలంలో 99.82 శాతం, ఘట్‌కేసర్ మండలంలో 99.81 శాతం హాజరు నమోదయ్యాయి. జిల్లాలో పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా నిర్వహించబడుతున్నాయని డీఈఓ ఐ. విజయకుమారి పేర్కొన్నారు.



# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 14):** వికారాబాద్ జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు.గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో ఎలాంటి లోటు లేదని, ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కలెక్టర్‌తెలిపారు.జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగిందని, జిల్లామరియు మండలం వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన అట్టి వ్యక్తులపై న చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని , బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 7 ( నిత్యావసర వస్తువుల పరిరక్షణ )చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

# గ్యాస్ సిలిండర్లు బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి
- అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి
- పోలీసులు నిఘా ఉంచి 'బ్లాక్'ను అరికట్టాలి
- అధికారులు అప్పమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 14) :** గ్యాస్ సిలిండర్లు బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి హెచ్చరించారు. శనివారం సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు, సివిల్ సప్లై, రవాణా, విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులతో అడిగి తెలుసుకొని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. హాస్టల్స్, హాస్పిటల్స్‌లో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నట్లు, యధావిధిగానే సరఫరా జరుగుతుందన్నారు. సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరిస్తామని చెప్పారు. జిల్లాలో



గ్యాస్ గోదాంలో నిర్వహకులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్

గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో జిల్లా కలెక్టర్ చైర్మన్, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్‌గా 12 మంది సభ్యులతో కమిటీ ఉందని చెప్పారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్

మిగతా 3లో

ప్రజలకు సులభంగా రిజిస్ట్రేషన్ సేవలు అందించాలనే లక్ష్యంతోనే

# మునగనూరులో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 14 ) :చుట్టూ ప్రక్కల ప్రజలకు సులభంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ సేవలు అందించాలనే లక్ష్యంతోనే ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ లో గల మునగనూరులో నూతనంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంను ఏర్పాటు చేయడం జరిగిందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం మునగనూరు లో నూతనంగా ప్రారంభించిన సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డితో కలిసి మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం సబ్ రిజిస్టర్ అధికారి ఎన్.విజయ్ తో కలిసి నూతన కార్యాలయంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పల్ సేవలను ప్రజలకు దగ్గర చేయడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.గతంలో స్థానికంగా ప్రజలు రిజిస్ట్రేషన్ పనుల కోసం అనేక ఇబ్బందులు పడుతూ దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని ,ఇకపై ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయం స్థానికంగా ఉండటంతో స్థానిక ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని ఆయన తెలిపారు.వేగంగా రిజిస్ట్రేషన్ సేవలు అందించేందుకు అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పల్ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల చెంతకు చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోశికె ఐలయ్య, కొత్త కురుమ మంగమ్మ, నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, వేముల అమరేందర్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, నక్క శ్రీనివాస్ గౌడ్, గుత్త వెంకట్ రెడ్డి, అంజయ్య, రాగ్యా నాయక్, రేవల్లె యాదగిరి, వద్దీగళ్ళ బాబు, అధికారులు నాగభూషణ్ చారి, రోహిత్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని అమలు చేసిన సర్పంచ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి14 ) మండల పరిధిలోని సింగంపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల కవిత కృష్ణయ్య దంపతుల కూతురు వివాహానికి గ్రామ సర్పంచ్ శానమోని సత్యం రూ. 5000/- ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గడిచిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీను, తానేష, అయోధ్య, ప్రభాకర్, వంశీ, మనీ, చింటూ, శ్రీశైలం, శేఖర్, నాగేష్ ఉన్నారు.

## తెలంగాణ బీజేపీ కోఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా కోలన్ శంకర్ రెడ్డి నియామకం



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 14): భారతీయ జనతా పార్టీలో మూడున్నర దశాబ్దాలుగా అలుపెరుగని సేవలందిస్తున్న సీనియర్ నాయకుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డిని తెలంగాణ బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్గా నియమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపారు.

ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ అన్నంటే నేనున్నా అన్న విశ్వాసాన్ని కార్యకర్తలు, ప్రజల్లో నింపిన నాయకుడిగా కోలన్ శంకర్ రెడ్డి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన నిరంతర కృషికి గుర్తింపుగా ఈ బాధ్యతలు అప్పగించారని బీజేపీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రామిడి శేఖర్ రెడ్డి, సంబే రవి కుమార్, పెద్దింటి సుధాకర్, నాలిక సూర్య ప్రకాష్, మునగాల ప్రభాకర్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, శ్యామా వినోద్ బాబు తదితరులు కలిసి కోలన్ శంకర్ రెడ్డి కీ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం స్వీట్లు తినిపించి, శాలువాతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తున్న కోలన్ శంకర్ రెడ్డి వంటి నాయకులకు బాధ్యతలు రావడం కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. కోఆపరేటివ్ రంగంలో పార్టీ బలోపేతానికి ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ..

తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్యకర్తలతో కలిసి కోఆపరేటివ్ రంగంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికతో గ్రామాల సమగ్రాభివృద్ధి

▶▶ కొల్కులపల్లిలో అధికారులు, పాలకవర్గసభ్యులతో కలిసి నర్సరీ మొక్కలు పరిశీలించిన సర్పంచ్ ▶▶ పశువులకు గాలికుంటు వ్యాధినివారణ టీకాలు పంపిణీ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 14): గ్రామాల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 99రోజుల పాటు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మాడ్గుల మండలం కొల్కులపల్లి సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భట్టు అనురాధకిషన్‌రెడ్డి అన్నారు. గ్రామపంచాయతిలకు నూతన పాలకవర్గాలు ఏర్పాటుకాబడ్డ ప్రస్తుత తరుణంలో అభివృద్ధితో పాటు ప్రజాసమస్యల పరిష్కారం, మౌళిక వసతుల కల్పనపై వార్డుసభ్యులు, సర్పంచ్‌లకు విడివిడిగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తిచేసిందని, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో శాఖల వారీగా గ్రామాలలో ప్రజా సమస్యలు గుర్తించి వాటి సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడతున్నట్లు ఆమె వివరించారు. ఈ మేరకు శనివారం కొల్కులపల్లి గ్రామపంచాయతిలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంపిఓ వేజన్న, ఏపిఓ నర్సింగ్, పంచాయతి కార్యదర్శి నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతి పాలకవర్గసభ్యులు, గ్రామస్థులతో కలిసి నర్సరీ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీ మొక్కలు ఎండల తీవ్రత, అకాల వర్షాల మూలంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండ చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలు, ఎద్దులు, దున్నలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీని వైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్, అధికారులతో కలిసి సర్పంచ్ అనురాధకిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువుల్లో సోకే గాలికుంటువ్యాధితో పాటు అంటువ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం పశువసంవర్ధకశాఖ ద్వారా అమలుచేస్తున్న పధకాలను సద్వినీయోగం చేసుకోవాలని పశుపోశకులు, పాడిరైతులు, రైతులంతా తమ పశుసంపదకు విధిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్థులు, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నర్సరీ మొక్కల సంరక్షణకు పకడ్బందీ ఏర్పాట్లు

▶▶ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆర్కపల్లి నర్సరీలో షెడ్ నెట్‌ల ఏర్పాటు

▶▶ ఎండలు, వర్షాల తీవ్రతకు నర్సరీ మొక్కలు దెబ్బతినకుండ నెట్ కవచంలా దోహదం : సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 14): వేసవి ఎండల తీవ్రతతో పాటు అకాల వర్షాల నేపథ్యంలో నర్సరీ మొక్కలు దెబ్బతినకుండ పకడ్భందీ ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆర్కపల్లి గ్రామపంచాయతి ఆధ్వర్యంలో నర్సరీ మొక్కల సంరక్షణకు నెట్‌లు ఏర్పాటుచేయడం జరిగిందని, వీటివల్ల మొక్కలకు ఎండల తీవ్రత, వర్షాల బెడద ఉండదని సర్పంచ్ వివరించారు. ఈ మేరకు ఆర్కపల్లి నర్సరీలో పెంచే మొక్కల రక్షణకు ఏర్పాటుచేసిన షెడ్‌నెట్‌లను శనివారం పంచాయతి కార్యదర్శి భానుశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య, ఉపసర్పంచ్ తోలు రవీందర్, పంచాయతి సిబ్బందితో కలిసి సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు నర్సరీలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. నర్సరీలో పెంచిన మొక్కలను వర్షాకాలంలో గ్రామంలోని వివిధ ప్రదేశాల్లో నాటేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నట్లు సర్పంచ్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోలు రవీందర్, పంచాయతీ కార్యదర్శి భానుశ్రీ , ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బ్రాహ్మణపల్లి గ్రామస్థుల తోడ్పాటు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 14): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పులికంటి మహేష్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందాడు. ఈ మేరకు సర్పంచ్ కోరుకోరు తిరుపతయ్య, 5వ వార్డుసభ్యులు గోరటి వెంకటేష్‌ల చొరవతో గ్రామస్థులు మృతుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా సమకూర్చిన 27వేల 300 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం పులికంటి మహేష్ కుటుంబీకులకు అందజేశారు. అదే విధంగా మహేష్ మృతివార్త తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జడ్‌పిటిసి, మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా తాను మహేష్ కుటుంబీకులకు అందజేసినట్లు సర్పంచ్ కోరుకోరు తిరుపతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరటి చెన్నమ్మ తిరుపతయ్య, వార్డు సభ్యులు పులికంటి కొములయ్య, కట్ట కృష్ణవంశీ గ్రామస్థులు గోరటి తిరుపతయ్య, కట్ట లక్ష్మయ్య, నల్లవెల్లి కుమార్, నల్లవెల్లి శేఖర్, గోరటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులోని భద్రేశ్వర స్వామి టెంపుల్‌కు జాతర కమిటీ నియామకం

- అధ్యక్షులుగా మేడి మహేష్‌తో పాటు మరో ఏడు గురికి స్థానం
- ఉత్తర్వులు జారీ చేసిన ఎండోమెంట్ శాఖ




**తాండూరు, మేజర్ న్యూస్ (మార్చి 14):**వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఎంతో ప్రసిద్ధి గాంచి ఉన్న శ్రీ భావిగి భద్రే శ్వర స్వామి వారి దేవాలయంకు సంబంధించి జాతర కమిటీని ఎండోమెంట్ శాఖ నియామకం చేసింది.ఇందుకు సంబందించిన జీవో ఆర్డర్ కాపీని శనివారం నాడు అధికారులు విడుదల చేశారు. జాతర కమిటీ అధ్యక్షులు గా మేడి మహేష్ ను నియామకం చేసింది ఆయనతో పాటు సభ్యులు గా శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్, శంకర్, శెట్టి చంద్రకాంత్,మాద్రికి చంద్రకాంత్, కోర్వర్ అంజలి, సంకేత్, లను నియామకం చేసింది. గతంలో కూడా ఈ టెంపుల్ కు సంబంధించి రెన వేషన్ కమిటీ ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం భద్ర ప్ప స్వామి కి సంబంధించి జాతర ఉత్సవా లను దృష్టిలో పెట్టుకొని జాతర కమిటీ ని నియామకం చేసింది. ఉగాది పండుగ నుండి ఇక్కడ పెద్ద ఎత్తున జాతర ఉత్సవా లు జరగడం అనవయతీగా వస్తుంది. ఈ సందర్భంగా మేడి మహేష్ మాట్లాడుతూ... జాతర ఉత్సవా లను ఘనంగా నిర్వహిస్తాం అని అన్నారు. ప్రభుత్వఆదేశాల ను పాటిస్తూ ప్రజలకు అన్నీ సౌకర్యాలు కల్పిస్తూ అందరి సహకారంతో ముందుకు సాగుతాం అని మేడి మహేష్ పేర్కొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శ్రీకారం..

- సర్పంచ్ సీతారాం నాయక్..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 14):**కుల్కచర్ల మండల పరిధిలోని ఎత్తు కాల్వ తండా అనుబంధ గ్రామమైన టేకుల తండాలో సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సీతారాం నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఈ సిసి రోడ్డు పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. రోడ్డు పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు సులభంగా మారుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రకాష్, స్థానిక నాయకులు సేవ్య, రాజేందర్, గోపాల్ తిక్య నాయక్, లక్ష్మణ్, డాక్య నాయక్, మహేష్ తదితరులు ఉన్నారు.

## బొంపల్లిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న గ్రామ సర్పంచ్ విజయ పవన్ యాదవ్



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 14):** దోమమండల పరిధిలోని బొంపల్లి గ్రామ పంచాయతీలో ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా బొంపల్లి గ్రామ సర్పంచ్ విజయ పవన్ యాదవ్ పాల్గొన్నారు.విందులో భాగంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కులమత విభేదాలు లేకుండా, మత సమరష్యాలకు చోటు లేకుండా కలిసి మెలిసి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గ్రామ ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజు 'పది'పరీక్షలు ప్రశాంతం

మొదటిపేజీ తరువాయి...

10 సిట్టింగ్ స్క్వాడ్స్ విధులు నిర్వహించారు. నలుగురు జిల్లా స్థాయి అబ్జర్వర్లు పర్యవేక్షించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని సెంటర్ల వద్ద తాగునీరు ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించారు. కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలులో ఉంచారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపింది. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు.

**పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా



సాగేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ సి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మొదటిరోజు గచ్చిబౌలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు



చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్నీ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల్లో వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.

# గ్యాస్ సిలిండర్లు బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి...

సరఫరాలో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి హాస్టలు పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్‌కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్లను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ, సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పకడ్బందీగా



వ్యవహరించాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారుయధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు.అనంతరం సరూర్నగర్‌లోని ఐశ్వర్య గ్యాస్ ఏజెన్సీ మరియు వనస్థలిపురంలోని శ్రీనివాస్ గ్యాస్ ఏజెన్సీల గోదాములను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్యాస్ సరఫరా చేయాలని ఏజెన్సీ వారికి సూచించారు. ఈ సమావేశంలో కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, జిల్లా వైద్యాధికారి లలితా దేవి, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, రామేశ్వరీ దేవి, ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన కోలుకుంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ

- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు, పరీక్ష కిట్, రవాణా సౌకర్యం, భోజన సదుపాయం కల్పించిన సర్పంచ్



**వికారాబాద్,మేజర్ న్యూస్ (మార్చి 14):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, కోలుకుంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ



పదవ తరగతి విద్యార్థులకు బోర్డు ఎగ్జామ్స్ ఫీజు,ఎగ్జామ్స్ కిట్ అందజేయటంతో పాటు వారికి గ్రామం నుండి మోమిన్పేట్ పరీక్షా కేంద్రానికి రవాణా సౌకర్యం,పరీక్షల అనంతరం వారికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, వార్డ్ మెంబెర్స్ నాగమణి, స్వరూప,బిచప్ప,కాసిం,గ్రామ పెద్దలు కుత్బుద్దీన్, సంగమేశ్వర్, అబ్దుల్, శ్రీనివాస్, రాజు,రషీద్,వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

▸▸ ఎమ్మెల్యే కాలె యాదయ్య ▸▸ ఏడాది మున్సిపల్ బడ్జెట్ రూ.10కోట్ల2లక్షల90వేల అంచనా





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి14): పట్టణ అభివృద్ధి కోసం అధికారులు, కౌన్సిలర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ 2026-2027 ఆర్థిక సంవత్సరం మొదటి బడ్జెట్‌సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈసమావేశానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై 2026-2027 సంబంధించిన బడ్జెట్‌పై చర్చించారు. మున్సిపల్ కార్యాలయానికి ఏడాదికి పన్నుల రూపంలో రూ. 10కోట్ల2లక్షల90వేల వస్తాయని అంచనా వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టణ అభివృద్ధికి అధికారులు, కౌన్సిలర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజ్‌లు, వీధి దీపాలు తదితర సధుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పన్నుల వసూళ్లపై అధికారులు, కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పేదలపై పన్నుల భారం మోపొద్దన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ కాసుల రాముగౌడ్, మేనేజర్ నరేందర్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, పైండ్ల మధుసూదన్‌రెడ్డి, సుచితబల్వంత్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, బక్కారెడ్డి మాధవియాదిరెడ్డి, కృష్ణనాయక్, దూత మల్లేష్, సువర్ణచందు, శ్రీనివాస్‌రెడ్డి, మంగమ్మమల్లేష్, అత్తెల్లి మనీషాఅనంత్‌రెడ్డి, పెదోళ్ల దయాకర్, మీనాక్షి సత్యనారాయణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మున్సిపల్ అభివృద్ధిపై అంచనా

చేవెళ్ల మున్సిపల్ కార్యాలయానికి ఏడాదికి రూ. 10కోట్ల2లక్షల90వేలు వస్తాయని అంచనా వేశారు. డిపాజిట్లకు రూ. 9లక్షలు, గ్రాంట్ల రూపంలో రూ. 2కోట్ల 4లక్షలు, జీతాలు రూ. 2కోట్ల45లక్షల 80వేలు, కరెంట్ చార్జీలు రూ. 16లక్షలు, వనమహోత్సవంకు రూ. 78లక్షల96వేలు, పారిశుద్ధ్య ఖర్చులు రూ. 80లక్షలు, లోన్ల చెల్లింపులు రూ. 1లక్ష50వేలు, అభివృద్ధి పనులకు రూ. కోటి 52లక్షలు, గ్రాంటు రూపేణా ఖర్చులు రూ. 2కోట్ల 4లక్షలు, ఇతర నిర్వాహణ ఖర్చులు రూ. 13కోట్ల97వేలు ఖర్చులు అవుతాయని అంచనా వేశారు. రూ. 33లక్షల50వేలు మిగులు బడ్జెట్ ఉంటుందని కమిషనర్ వెంకటేశం తెలిపారు.

# జల్‌పల్లిలో జిహెచ్ఎంసి కమిషనర్ అకస్మిక పర్యటన

▸▸ 99 రోజుల కార్యాచరణపై సమీక్ష ▸▸ రంజాన్ సందర్భంగా ఈద్గాల వద్ద ఏర్పాట్ల పరిశీలన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 14): శంషాబాద్ జోన్, జల్ పల్లి సర్కిల్ పరిధిలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ శనివారం ఆకస్మిక పర్యటన చేశారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ, శానిటేషన్, పారిశుద్ధ్యం, సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పహాడీ షరీఫ్ ఈద్గాల వద్ద జరుగుతున్న రంజాన్ ఏర్పాట్లను, నిర్వహించే కార్యక్రమాలను ఆయన, శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ మాట్లాడుతూ. సర్కిల్ పరిధిలో 99 రోజుల ప్రణాళిక కార్యచరణను పక్కాగా నిర్వహించాలన్నారు. జల్ పల్లిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, పారిశుద్ధ్య లోపాలను సరిదిద్దాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులకు సూచించారు. రంజాన్ సందర్భంగా ముస్లింలు నమాజ్ కు ఇబ్బందులు పడకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్,డిఈఈ(ఎస్ డబ్ల్యూఎం) ఇస్రత్ ఆయేషా, ఏఈ(ఎస్ డబ్ల్యూఎం) వినీత్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబ, వార్డ్ ఆఫీసర్లు, ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.



# పల్లె ప్రకృతి వనాలను ఎండాకాలంలో సంరక్షించుకోవాలి

రూరల్ డెవలప్ మెంట్ డిప్యూటీ కమీషనర్ జాన్ వెస్లీ



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి) ఎండాకాలం వచ్చినందున పల్లె ప్రకృతి వనాలలోని మొక్కలు,చెట్లు ఎండి పోకుండా సంరక్షించుకోవాలని పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్ మెంట్ డిప్యూటీ కమీషనర్ జాన్ వెస్లీ సూచించారు. 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రణాళిక పనలు పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం,నర్సరీ, కంపోస్టు యార్డుల పరిశీలించి సంతృప్తి చెందారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరణకు వచ్చినప్పుడు తడి చెత్త,పొడి చెత్త వేరు చేసేటట్టుగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు,నర్సరీలను సక్రమంగా కొనసాగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీవో సురేష్ మోహన్,డీఎల్‌పీవో సమిరెడ్డి, ఎంపీడీవో సరిత,ఎంపీవో గీత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉపసర్పంచ్ సన్నీళ్ళ సంధ్యా, పీల్డ్ అసిస్టెంట్ నర్సింహా, నాయకులు గానుగుపేట అశోక్ పాల్గొన్నారు.



# మహేశ్వరం ఉద్యమకారుల కవ్వీనర్‌గా ప్రవీణ్ పటేల్



మహేశ్వరం,మేజర్‌న్యూస్( మార్చి14): మహేశ్వరం నియోజకవనర్గ ఉద్యకారుల పోరం కన్వీనర్‌గా అమీర్‌పేట్ గ్రామానికి చెందిన ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ను నియామించారు. శనివారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారల ఫోరం చైర్మన్ ,పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ పత్రిక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమకారులను ఐక్యం చేస్తూ తెలంగాణ పున: నిర్మాణం కోసం పని, ఉద్యమకారుల ఆకాంక్షల కోసం పాటుపడాలని కోరారు.

# ఎంపి నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం




మహేశ్వరం,మేజర్‌న్యూస్( మార్చి 14): మహేశ్వరం మండలంలోని నాగిరెడ్డిపల్లి తండాలో శనివారం ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. తండా అభివృద్ధి కోసం ఎంపీ రూ.5 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈరోడ్డును సిద్దోజు మాధవ చారి మాజీ సర్పంచ్ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్. పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ బూత్ అధ్యక్షులు కె పార్వతలరాజు మాజీ ఉప్ప సర్పంచ్ అంగోత్ కృష్ణ నాయక్, బీజేపీ మండల గిరిజన మోర్చా నాయకులు కిషన్ నాయక్, జిల్లా గిరిజన మోర్చా నాయకులు చెన్నైరెడ్డి బీజేపీ మండల మాజీ ఉపాద్యాక్షులు మాధవ్ మండల దళిత మోర్చా అధ్యక్షులు కడల కుమార్ వార్డ్ సభ్యులు అంగోత్ రాజేష్ నాయక్ , అభినందన్ మాజీ వార్డ్ సభ్యులు, మిద్దె శివ రెడ్డి, సురేందర్ చారి,కృష్ణ,అంగోత్ మోతి, మాల్యా,ఉష, వల్య, కిషన్, శ్రీకాంత్ ,ప్రవీణ్, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.మా నాగిరెడ్డి పల్లి తండాకు సీసీ రోడ్ మంజూరు ఇచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, నాగిరెడ్డి పల్లి గ్రామ, తండా ప్రజల అందరి తరుపున ధన్యవాదములు.

# నిధుల మంజూరుపై హర్షం

▸▸ జాపాల గ్రామ అభివృద్ధికి రూ. 50 లక్షల నిధులు

▸▸ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 14) : మండలంలోని జాపాల గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షులు చేతాళ్ల సతీష్ మాట్లాడుతూ..జాపాల గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి14): ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....కర్ణాటక రాష్ట్రం కోప్లా జిల్లా గంగావతి మండలం గూడూర్ గ్రామానికి చెందిన రామస్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి ముడిమ్యాల గ్రామ శివారులోని ఓ ఫాంహౌస్‌లో పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం 11గంటలకు బైక్ నెంబర్‌ప్లేట్ బిగించుకునేందుకు ముడిమ్యాల నుంచి చేవెళ్లకు వచ్చాడు. సాయంత్రం తిరిగి వెళ్తుండగా వికారాబాద్ డిపోకు ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి చేవెళ్ల వైపు వస్తుంది. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో శ్రీనివాస్‌కు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పూడూర్ మేజర్ న్యూస్,(మార్చి 14):** ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడానికి రేవంత్ సర్కార్ రోడ్ల నిర్మాణాలు చేపట్టిందని తెలిపారు.బీజాపూర్ హైవే రోడ్డు నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు1100 మీటర్ల ఫార్మేషన్ రోడ్డును ప్రారంభించారు.త్వరలోనే సిసి రోడ్డు రెండు కల్వర్టులు నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో 44 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.అనంతరం గొంగుపల్లి,బాకాపూర్, చెన్గోముల్,గట్టుపల్లి గ్రామాలను నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను,మన్నెగూడలో బస్తి దవాఖానాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం బస్తి దవాఖానాలను ఏర్పాటు చేసిందన్నారు.బస్తి దవాఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలు నేటి నుంచి అమల్లోకి వస్తాయని అన్నారు.గ్రామ ప్రజలకు అవసరమైన సేవలు చేయడానికి పంచాయతీ భవనాలు కీలకంగా పనిచేస్తాయని తెలిపారు. గ్రామపంచాయతీ భవనాలు లేని గ్రామాలకు నూతన భవనాలు మంజూరు చేస్తామని అన్నారు.ప్రజల జీవితాలలో మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు,హైకోర్ట్ న్యాయవాది కడుమూరు ఆనందం,మాజీ సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్,డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్,సర్పంచులు ఖిజర్ పాషా,శ్రీనివాస్ రెడ్డి భూపతిరెడ్డి,రామచంద్రయ్య, జైపాల్ రెడ్డి,అంబటి రాజు, ఎం సత్యం, తాసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో పాండు నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, షకీల్,అజీమ్ పటేల్, నారాయణ, అబ్రహం, సుభాష్, పాపిరెడ్డి, గోవర్ధన్ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తాండూరు పట్టణాన్ని "సుందర" పట్టణంగా తీర్చి దిద్దుకుందాం

- ప్రజా పాలనలో ప్రగతికి బాటలు వేద్దాం
- మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి వెల్లడి



**తాండూరు, మేజర్ న్యూస్ (మార్చి 14):** తాండూరు పట్టణాన్ని ఆదర్శ సుందర పట్టణంగా తీర్చి దిద్దుకుందాం అని, ప్రజా పాలనలో ప్రగతి కి బాటలు వేద్దాం అని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి నీరజ బాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్య చరణలో భాగంగా శనివారం నాడు తాండూరు లోని ఇందిరా చౌక్, శివాజీ చౌక్, బస్టాండ్, భద్రప్ప చౌక్ లల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నీరజ మాట్లాడుతూ.... అందరి సహకారంతో పట్టణాన్ని అన్నీ రంగాలలో అభివృద్ధి చేద్దాం అని అన్నారు.ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేద్దాం అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చెర్మన్ రజాక్, మున్సిపల్ శాఖ మేనేజర్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ మల్లేశం తో పాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా కార్యవర్గం ఏర్పాటుకు జాబితా తయారు

- జాబితా లిస్ట్ ను రాష్ట్ర అధ్యక్షునికి అందజేసిన, జిల్లా అధ్యక్షులు
- నేడో రేపో వెలువడనున్న జాబితా

**తాండూరు,మేజర్ న్యూస్ (మార్చి 14):** కాంగ్రెస్ పార్టీకి చెందిన వికారాబాద్ జిల్లా కొత్త కార్యవర్గం ఏర్పాటు కు సంబందించిన జాబితా సిద్దమైనది. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కి సంబందించిన జిల్లా కార్యవర్గం ఏర్పాటు జాబితాను టీపీసీసీ అధ్యక్షులైన మహేష్ కుమార్ గౌడ్ కు జిల్లా అధ్యక్షులు దారసింగ్ ఇప్పటికే అందజేశారు.కొన్ని నెలల క్రితం రాష్ట్ర స్థాయిలో జిల్లా అధ్యక్షులు ఎంపిక ఐనప్పటికిని జిల్లా స్థాయి లో కార్యవర్గం ను ఎంపిక చేయలేరు పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు పూర్తి కావడం తో పార్టీ పెద్దలు కార్యవర్గం ఏర్పాటు పై దృష్టిపెట్టి ఏర్పాటు కు శ్రీకారం చుట్టనున్నారు. వికారాబాద్ జిల్లాలో ని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్, నియోజకవర్గాలకు సంబంధించి దాదాపుగా యాభై మందికి పైగా కార్యవర్గంలో చోటు కల్పించానున్నారు. ఈ సందర్బంగా శనివారం నాడు సాయంత్రం జిల్లా అధ్యక్షులు దారా సింగ్ సూర్య ప్రతినిధి తో మాట్లాడారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలను సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా లిస్ట్ ను రాష్ట్ర అధ్యక్షునికి ఇవ్వడం జరిగింది అని నేడో రేపో ఎంపిక చేస్తాం అని పేర్కొన్నారు. అలాగే త్వరలోనే జిల్లాలోని మండలాలకు, పట్టణాలకు అధ్యక్షులను నియమిస్తాం అని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ లో అందరికీ ప్రాధాన్యత ఉంటుంది అని ధారాసింగ్ పేర్కొన్నారు.



# వైభవం.... గౌతమి పదో వార్షికోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన కీసర ఏస్.ఐ శ్రీనివాస్ రెడ్డి
- అలరించిన విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు








**కీసర, మేజర్ న్యూస్,(మార్చి 14):** చిర్యాల్ గౌతమి డిఫెన్స్ ఆకాడమీ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. అకాడమీ డైరెక్టర్ కే. సత్యం ఆధ్వర్యంలో పదో వార్షికోత్సవంకు ముఖ్య అతిథిగా కీసర ఎసై శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే భావనతో చిర్యాల్ లో అకాడమీ స్థాపించడం అభినందనీయమన్నారు. ఈ కళాశాల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. అకాడమీ డైరెక్టర్ సత్యం మాట్లాడుతూ ఫీజుల ఒత్తిడి లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధన తమ గౌతమి డిఫెన్స్ అకాడమీలో జరుగుతోందని, నిరుపేదలైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశ్యంతో ముందుకుపోతునట్లు తెలిపారు. వార్షికోత్సవం లో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ గౌతమీ, వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య, శ్రీధర్, ఎక్స్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ సత్యనారాయణ, రవీందర్, సాయిరాజ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సీఎంరిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం

### డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 14):** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండలంలో నిరుపేద కుటుంబానికి చెందిన సీమ పూజ శ్రీనివాస్ కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన చెక్కులను బాధితులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం తరపున మంజూరైన సహాయాన్ని ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా బోలుసాని భీంరెడ్డి మాట్లాడుతూ...ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య సహాయం అందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైనప్పుడు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, వార్డ్ సభ్యులు మోత్కూర్ వెంకటేష్, కడుమూరి రాంరెడ్డి, ఐలగారి కృష్ణయ్య స్థానిక నాయకులు వేపూరి నర్సింలు, లింగంగారి రాములు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి

# నల్లవాగు బ్రిడ్జ్ పట్టించుకోరా





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 14): జల్ పల్లి సర్కిల్ మామిడిపల్లిలోని బాలాజీ కాలనీ ప్రక్కనుంచి ప్రవహించే నల్లవాగుపై నిర్మించిన బ్రిడ్జ్, భారీ వర్షంకు కొట్టుకొని పోయి ఐదు సంవత్సరాలు అవుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడినప్పుడు శంషాబాద్ ఎయిర్ పోర్ట్, మామిడిపల్లి వర్షపు నీరు మామిడిపల్లి నల్ల వాగు నుంచి జల్ పల్లి చెరువులోకి వెళ్తుంది. బాలాజీ కాలనీ వాసుల కోసం నల్ల వాగుపై ఓ బ్రిడ్జ్ నిర్మించగ, అది ఐదు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జ్ కొట్టుకోపోందన్నారు. తిరిగి బ్రిడ్జ్ నిర్మించాలని ప్రజా ప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

జిహెచ్ఎంసీ ఉన్నత అధికారులు తెగిపోయిన బ్రిడ్జ్ ను పరిశీలించి నిధులు కేటాయించాలనిస్థానికులు కోరుతున్నారు.



ప్రజా ప్రతినిధులు అధికారులు పటించుకోవడం లేదు, గుర్జని గణేష్ గౌడ్. మామిడి పల్లి, బాలాజీ కాలనీ వద్ద నల్లవాగు నాలాపై నిర్మించిన వంతెన ఐదు సంవత్సరల క్రితం కురిసిన భారీ వర్షాలకు కొట్టుకోని పోయిందని, ఈ విషయం స్థానిక ప్రజా ప్రతినిధులకు బడంగ్ పేట్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు, జిహెచ్ఎంసీ అధికారులు పర్యటించి పరిశీలించి పనులు పూర్తి చేయాలి.

## కొనసాగుతున్న గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు



కందుకూరు, మేజర్ న్యూస్( మార్చి 14): పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల శిభిరాలు కొనసాగుతున్నాయి.శనివారం మండలంలోని కందుకూరు,ముచ్చర్ల, బేగంపేట్, మీర్ఖాన్పేట్ గ్రామాలలో ఆవులు356, గేదెలు 239 పశువులకు టీకాలు వేశామని, 36 మంది రైతులు లబ్ది పొందినట్లు పశువైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్.దీప్తి, షాహిన్షేక్, సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు, విద్యార్థినులకు శుభాకాంక్షలు

**- చౌదరి గూడెం మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు . శ్వేత చంద్రబాబు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: ( మార్చి:14): జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు విద్యార్థినులకు జిల్లేడు సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బి శ్వేత చంద్రబాబు బెస్ట్ ఆఫ్ లక్, శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో అత్యున్నత స్థాయి కి ఎదగడానికి పది పరీక్షలు శ్రద్ధగా వ్రాసి మొదటి మెట్టు అని ఆమె అన్నారు. మిరు ఏకాగ్రతతో పరీక్షలు వ్రాయాలని సూచించారు. మీమీ తల్లిదండ్రులు మిపై పెట్టుకున్న ఆశయాలు సాకారం చేసుకోవడానికి మీ రు ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులు సాధించ వచ్చు అని ఆమె తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి షా ది మొబారక్ పేదింటి ఆడపడుచులకు వరం..

**-షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్**





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:14): శనివారం నాడు ఉదయం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ కళ్యాణ లక్ష్మి షా ది మోబారాక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షా ది మోబరక్ పథకాలు పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. మీ జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని ఆయా గ్రామాల కు చెందిన 38 మంది లబ్దిదారులకు చెక్కులు పేదింటి ఆడపడుచులకు కుటుంబ అవసరాలకు ఎంతొ ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జగదీశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, గుఱ్ఱం పల్లి సర్పంచ్ ఇర నీ జంగయ్య, చౌదరి గూడెం సర్పంచ్ శ్వేత చంద్రబాబు, జిల్లేడు సర్పంచ్ మౌనిక శశిధర్, రావి ర్యల సర్పంచ్ ధీమా నిలయా, తుమ్మల పల్లి సర్పంచ్ సాన సలీమ్ హర్షద్ పటేల్, బంగారు అంజయ్య, జిల్లేడు ఏళ్ళేస్వర్, పద్మా రం వెంకటయ్య, చెన్ని గారి నర్సింహులు, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సలీమ్, మేకల యాదయ్య, పొట్టి ఉమా రాణి రమేశ్, ఉమా మహేశ్వ రీ యాదయ్య, పుల్లగారి శారద మల్లేశ్, యేనికే పల్లి లక్ష్మయ్య, అంజయ్య, వీరన్న పెట సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పాటుపడాలి : ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు,మేజర్ న్యూస్ (మార్చి14) గ్రామాల అభివృద్ధికి ప్రతి సర్పంచ్ పాటుపడి, కృషి చేయాలని ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మేడిగడ్డ తండాలో సర్పంచ్ రాజేశ్వరితో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నర్సరీ నిర్వహణను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలకు సూర్యరశ్మి తగలకుండా షెడ్ నెట్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ రాజేశ్వరికి సూచించారు అదేవిధంగా పాఠశాల, అంగన్వాడీ కేంద్రంల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని కోరారు. తండాలోని వీధి కుక్కలకు వాక్సినేషన్ కార్యక్రమం చేపట్టాలని వెటర్నరి డాక్టర్ కు సూచించినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,ఏపీవో మాధవ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు, తదితరులుపాల్గొన్నారు.

## చేవెళ్లలో అయ్యప్ప పడిపూజ



చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి14): స్వామియే శరణం అయ్యప్పా అంటూ చేవెళ్ల అయ్యప్ప స్వామి దేవాలయం మర్మోగింది. దేవాలయం కమిటీ సభ్యులు శనివారం దేవాలయంలో పూజరి కిరణ్కుమార్ ఆధ్వర్యంలో గణపతి, సుబ్రమణ్యస్వామి, మాలికపురోత్తమ మంజుమాథ, నాగరాజు స్వాములకు పంచామృతాభిషేక కార్యక్రమాలు చేపట్టారు. అయ్యప్ప మాల ధరించిన దేవర రఘునాథ్రెడ్డి, కన్నెస్వామి దేవర గిరీష్రెడ్డి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప భక్తులు అలపించిన భక్తి పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులు 18మెట్లకు పడిపూజ నిర్వహించి పడిని కాల్చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో అయ్యప్పస్వాములు మల్గారి దయాకర్రెడ్డి, పెద్దినోళ్ల నర్సింలు, మహేందర్రెడ్డి, ఉదయ్కిరణ్రెడ్డి, భక్తులు దామోదర్, క్రిష్ణ, బాలయ్య, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

**దూసకల్ ప్రభుత్వ బడిలో ఘనంగా స్వయం పరిపాలన..**



ఫరూఖ్నగర్,మేజర్న్యూస్(మార్చి14):విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు భోధించి అలరిలంచారు. శనివారం మండల పరిధిలోని దూసకల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులు ఎంఈఓగా యశస్విని, హెచ్ఎంగా శ్రావ్య, డిఈఓగా తనూశ్రీ, ఉపాధ్యాయులుగా చైత్ర,రమ్య, మీనాక్షీ, రెనీషా, వాణిశ్రీ, సంజన, హన్విక, రిషిక, సోనిక, చైత్ర, ప్రణీతలు తోటి విద్యార్థులకు పాఠాలు భోధించారు. తోటి వారు చెప్పే పాఠాలను విద్యార్థులు సైతం శ్రద్ధగా విని తన విధేయతను చాటారు..అనంతరం ఉపాధ్యాయులతో తమ అనుభవాలను పంచుకొని చిన్నారి ఉపాధ్యాయులు సంబురపడ్డారు. భోధనలో ఉత్తమ ప్రతిభ చాటిన వారికి ప్రధానోపాధ్యాయురాలు రేవతి బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్బాయి, సర్ఫరాజ్ అన్వర్, శ్రీనివాస్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి : సర్పంచ్ బైరు కొండల్‌రెడ్డి



కందుకూరు, మేజర్న్యూస్( మార్చి 14): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక'లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ బైరు కొండల్రెడ్డి కోరారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 9 వ రోజు గురు వారం మండలంలోని జైత్వారంలో 'పల్లె ప్రకృతి వనాన్ని' సర్పంచ్ కొండల్రెడ్డి, ఉప సర్పంచ్ డి.నవీన్, పంచాయతీ కార్యదర్శి వెంక టేష్తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా పల్లె ప్రకృతి వనాలను శుభ్రపరచడం జరిగిందని, ఎండి పోయిన మొక్కల తొలగించి కొత్తమొక్కలను నాటడం, కంచెలను బాగు చేయడం జరుగుతుందని తెలిపారు. చె త్తకుప్పలను తొలగించి పరిసరాలను పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇస్తూ పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ ఎరా పాఠశాలలో జంబ్లింగ్ విధానంలోనే పరీక్షలు

- సాఫ్ట్‌వేర్ ద్వారా కొందరికి అదే కేంద్రం కేటాయింపు
- అపోహలకు తావులేదు: డీఈఓ విజయకుమారి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 14):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14 నుంచి ప్రారంభమైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి శనివారం తెలిపారు. జిల్లాలో మొత్తం 903 పాఠశాలల నుంచి 49,999 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతుండగా, ఇందుకోసం 237 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను జంబ్లింగ్ విధానం ద్వారా కేటాయించినట్లు వివరించారు. జిల్లాలోని కూకట్‌పల్లి పరిధిలోని న్యూ ఎరా పాఠశాలలో మొత్తం 337 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ జోన్ పరిధిలో 4 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి 17 పాఠశాలలకు చెందిన 857 మంది విద్యార్థులను కేటాయించినట్లు చెప్పారు. జంబ్లింగ్ విధానం ప్రకారం న్యూ ఎరా పాఠశాలకు చెందిన 81 మంది విద్యార్థులకు అదే పాఠశాలలో పరీక్షా కేంద్రం కేటాయించబడింది. సాధారణంగా విద్యార్థులను ఇతర పాఠశాలల కేంద్రాలకు కేటాయించే విధానం అమల్లో ఉన్నప్పటికీ, ఈ సందర్భంలో సాఫ్ట్‌వేర్ ద్వారా కొంతమంది విద్యార్థులకు అదే పాఠశాలలో పరీక్షా కేంద్రం వచ్చినట్లు డీఈఓ తెలిపారు. మిగతా విద్యార్థులను సాఫ్ట్‌వేర్ ఆధారిత జంబ్లింగ్ పద్ధతిలో ఇతర కేంద్రాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై కొన్ని వర్గాల నుంచి అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో డీఈఓ వివరణ ఇచ్చారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆ పాఠశాలకు చెందిన సిబ్బందిని పరీక్షా విధుల్లో పెట్టకుండా పూర్తిగా ఇతర పాఠశాలల ప్రభుత్వ ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించినట్లు వివరించారు. అదనంగా పర్యవేక్షణ కోసం రెవెన్యూ శాఖకు చెందిన నలుగురు సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులను కూడా నియమించినట్లు తెలిపారు. పరీక్షలను పూర్తిగా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నామని పేర్కొంటూ, విద్యార్థులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలకు హాజరుకావాలని డీఈఓ విజయకుమారి సూచించారు.

# పెద్దేముల్‌లో ప్రశాంతంగా పది పరీక్షలు

- మొదటి రోజు 566 మంది విద్యార్థులు హజర్... ఇద్దరు విద్యార్థులు గైరాజర్
- ఎంఈఓ నర్సింగ్‌రావు
- పరీక్ష కేంద్రం వద్ద గట్టి బందోబస్తు : ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్





**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -14):** పెద్దేముల్ మండలంలో పదో తరగతి పరీక్షలు మొదటి రోజు శనివారం ప్రశాంతంగా కొనసాగాయి. పెద్దేముల్ బాలుర, బాలికల, మంబాపూర్ మూడు పరీక్ష కేంద్రాలల్లో 568 మంది విద్యార్థులు హజరు కావలసి ఉండగా , 566 మంది పరీక్షకు హజరుకాగ, ఇద్దరు విద్యార్థులు గైరాజర్ అయినట్లు మండల విద్యాధికారి నర్సింగ్‌రావు తెలియచేశారు. పరీక్ష సమయం పూర్తి అయిన తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు.మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షకు 568 మంది విద్యార్థులు హజరు కావలసి ఉండగా, ఇద్దరు గైరాజర్ కాగ, 566 మంది విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు చెప్పారు.పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాలల్లో ఒకరు , మంబాపూర్ ఉన్నత పాఠశాలల్లో ఒకరు గైరాజర్ అయ్యారని ఆయా పాఠశాలల ఛీప్ సూపర్‌డెంట్‌లు తెలియచేశారు.మొదటి రోజు కావడంతో విద్యార్థులు ఉదయం 8.00 గంటలకే పరీక్ష కేంద్రాల వద్ద బారులు తీరారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీసరాల్లో గట్టి ఏర్పాట్లు చేయడం జరిగిందని , చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్‌లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, హెడ్ కానిస్టేబుల్ రఫీక్‌లు తెలియచేశారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు కాస్త భయందోళనకు గుర్తైనట్లు తెలస్తుంది. పరీక్షకు వచ్చిన విద్యార్థులకు ఎవరు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని పోలీసులు, అధికారులు ధైర్యం కల్పించాడు. అనంతరం ఆల్ ధీ బెస్ట్ చెప్పారు.

**పరీక్ష కేంద్రంను తనికి చేసిన ఎంపీడీఓ, ఎంఈఓ**

మండలంలో పెద్దేముల్ బాలుర, బాలికల పాఠశాలల్లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను మొదటి రోజు శనివారం పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్, ఎంఈఓ నర్సింగ్‌రావులు పరిశలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు... ఎంత మంది గైరాజర్ అయ్యారని ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు అడిగి తెలసుకున్నారు. మొత్తం 568 మందికి ఇద్దరు గైరాజర్ అయినట్లు ఆయా పాఠశాలల చీఫ్ సూపర్‌డెంట్‌లు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్షలు గట్టి పోలీస్ బందోబస్తు మధ్య ఆదీనంలో కొనసాగినట్లు అధికారులు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు వైద్య సేవలు కూడ అందుబాటుల్లో ఉంచడం జరిగిందన్నారు.

## ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 14 ):** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి నియోజకవర్గ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్‌తో కలిసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీలం మధు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ వేదికపై పూడూరు పండితునికి గౌరవం

- సంపత్ కుమార్ శర్మకు 'జాతీయ ఉత్తమ వైదికాగమ పండిత' పురస్కారం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి 14):** మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామానికి చెందిన కలగ సంపత్ కుమార్ శర్మకు తిరుపతిలో నిర్వహించిన జాతీయ శ్రీ వెంకటేశ్వర వేదశాస్త్ర ఆగమ విత్వత్ సదస్సులో 'జాతీయ ఉత్తమ వైదికాగమ పండిత' పురస్కారం లభించింది. ఈ నెల 8 నుండి 12 వరకు జరిగిన ఈ సదస్సులో దేశం నలుమూలల నుంచి వేద పండితులు పాల్గొన్నారు. సదస్సు ముగింపు సందర్భంగా 13వ తేదీన నిర్వహించిన సమాపనోత్సవ సభలో శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువు శ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి చేతుల మీదుగా సంపత్ కుమార్ శర్మ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రస్తుతం కీసరగుట్ట వేదపాఠశాలలో గత 12 సంవత్సరాలుగా స్మార్త అధ్యాపకుడిగా సేవలందిస్తున్న ఆయన వేద విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. 2020 సంవత్సరంలో కూడా 'ఉత్తమ స్మార్త పండిత' పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ శర్మ మాట్లాడుతూ,... వేద సంప్రదాయాలను పరిరక్షిస్తూ యువతకు వేద విద్యపై ఆసక్తి పెంచడం ప్రతి పండితుని బాధ్యత అని అన్నారు. వేద విద్యాభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు, శిష్యులు, స్థానికులు సంపత్ కుమార్ శర్మను అభినందించారు.

## మేడ్చల్ జిల్లాకు బీఎస్పీ కొత్త అధ్యక్షుడు వల్లమల్ల ప్రవీణ్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 14):** బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ సర్కిల్‌లోని పోచారం డివిజన్ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడకు చెందిన బీఎస్పీ సీనియర్ నాయకుడు వల్లమల్ల ప్రవీణ్‌ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఎస్పీ అధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్, మాన్యవర్ కాన్షీరామ్ సిద్ధాంతాల మేరకు బహుజన ఉద్యమాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా నిష్పత్తి ఆధారంగా అధికారంలో భాగస్వామ్యం సాధించడం, సమానత్వ సమాజం నిర్మాణం కోసం కొత్త నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం బీఎస్పీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. మేడ్చల్?మల్కాజ్గిరి జిల్లాలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే బాధ్యతను ప్రవీణ్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు వల్లమల్ల ప్రవీణ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బహుజన సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి, జిల్లాలో బీఎస్పీని బలమైన రాజకీయ శక్తిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాన ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ చేయడం అదృష్టంగా భావిస్తున్నా

- మూడు చింతల పల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి
- అక్కన్న మాదన్న దేవాలయంలో అన్నప్రసాద వితరణ



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 14):** మూడు చింతల పల్లి మండలం ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి అన్నారు శనివారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి లో అక్కన్న మాదన్న లు నిర్మించిన అతిపురాతనమైన శ్రీ విష్ణు శివాలయంలో శనివారం చైర్మన్ జాం రవి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామి వారి కృప,ఆశీస్సులతో ఎంసీ పల్లి మున్సిపాలిటీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషంగా ఉండాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. మన ప్రాంతంలో ఉన్న పురాతన దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలవే కాదు, సాంస్కృతిక పరంపరను కొనసాగించేవన్నారు. అలాంటి పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతుందనీ,ప్రజల్లో ఐక్యత, సాన్నిహిత్యం మరింత బలపడుతుందన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు అన్నదాత చైర్మన్ జాం రవి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు నీరజ్ గౌడ్ , అజయ్ కుమార్,నవీన్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు చిన్నలచ్చ శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి భూమేష్ గౌడ్, దత్తు గౌడ్, ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, ఆకుల నాగేష్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేత




**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి - 15):** పెద్దేముల్ మండల గోట్లపల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ సలాం , ఉప సర్పంచ్ చంద్రప్ప, వార్డు సభ్యులు, ముస్లీ మైనార్టీ కమిటి సభ్యులు రఫీక్‌తో పాటు పలువురు గ్రామ ప్రజలు కలసి రంజాన్ తోఫాను మహిళలకు అందచేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహమ్మద్ జలాం, మైనార్టీ నాయకుడు రఫీక్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి ముస్లీంలకు రంజాన్ ఈద్ ముబారక్ తోపాను అందచేయడం ఎంతో పుణ్యం అన్నారు. పేదలకు తమ వంతు సహకారం చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలియచేశారు.



## తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా

# ఆకుల మహేష్ కుమార్ ఘన విజయం

### ★ వికారాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తి కావడం వికారాబాద్ ప్రాంత ప్రజలకు ఎంతో గర్వకారణం

వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 14)ః
తెలంగాణ హైకోర్టు పరిధిలో నిర్వహించిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అడ్వకేట్ ఆకుల మహేష్ కుమార్ ఘన విజయం సాధించారు. మొత్తం 203 మంది అభ్యర్థులు పోటీ చేసిన ఈ ఎన్నికల్లో ఆయన మూడో స్థానంలో నిలిచి గెలుపొందడం విశేషం. న్యాయవాదుల మధ్య మంచి పేరు సంపాదించిన మహేష్ కుమార్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి అభిమానాన్ని పొందారు. కోర్టు పరిసరాల్లో అవసరమైన సౌకర్యాల కోసం ముందుకు రావడం, అవసరమైన వారికి సహాయం చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. సీరియల్ నెంబర్ 77తో పోటీ చేసిన మహేష్ కుమార్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న న్యాయవాదులకు ఉచితంగా పుస్తకాలు అందించడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఆసుపత్రుల్లో సహాయం చేయడం వంటి సేవల ద్వారా ఆయన మంచి గుర్తింపు పొందారు.ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన న్యాయవాదులు మంచి మెజార్టీతో ఆయనను గెలిపించారు. ఈ సందర్భంగా తనను విశ్వసించి గెలిపించిన న్యాయవాదులందరికీ ఆకుల మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# సబ్సిడీ మిని కిట్లతో వేసవిలో కూరగాయల దిగుబడి పెంచుకుందాం...

### ▶▶ రైతులకు ఉచిత సబ్సిడీ కిట్స్ పంపిణీలో ఎమ్మెల్యే వీర్లపల్లి...

### ▶▶ 70మంది రైతులకు మిని కిట్స్ అందజేత...





ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి14): వేసవిలో కూరగాయల దిగుబడిని పెంచడమే లక్ష్యంగా ఐఐహెచ్‌ఆర్ విత్తనాలను రైతులకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఉద్యాన శాఖ డివిజన్ అధికారి హిమబిందు ఆధ్వర్యంలో వంద శాతం సబ్సిడీతో మండల రైతులకు 20గుంటల భూమిలో సాగుకు సరిపడా నాలుగు రకాల కూరగాయల విత్తనాల మిని కిట్‌లను పంపిణీ చేశారు. డివిజన్ పరిధిలో 12 వందల మిని కిట్‌లను అందజేయనున్నట్లు వివరించారు. నీటి వసతి కలిగిన ప్రతి రైతుకు నాలుగు రకాల (టమాట, మిరప, చిక్కుడు,సోరకాయల) పంటల మేలురకమైన విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని, వేసవిలో కూరగాయల దిగుబడిని పెంచడమే లక్ష్యంగా ఉధ్యన శాఖ ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి రైతులను ప్రోత్సహింస్తుదని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి విశేష కృషి చేస్తుందని, రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను తీసుకొచ్చి రైతాంగ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ నాగయ్య, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌అలీఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పచులు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లిగుండ్ల గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి..చేవెళ్ల ఎమెల్యే కాలే యాదయ్య



శంకరపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 15)పిల్లిగుండ్ల గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని చేవెళ్ల ఎమెల్యే కాలే యధయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో సిసి రోడ్ల కోసం కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం శంకర్పల్లి మండల పరిధిలోని పిలిగుండ్ల గ్రామంలో 20 లక్షల రూపాయల నిధు లతో చేపట్టనున్న సిమెంట్ రోడ్ల ప్రక్రియకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేయూతతో గ్రామాలలో సిమెంట్ రోడ్లను వేగంగా ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ధరణి రమేష్, వార్డు సభ్యులు హారిక కిరణ్, స్వప్న రాఘవేందర్, అనూష మధుసూదన్ రెడ్డి, మొగులయ్య, సుమలత బంధిరెడ్డి, కావలి రాజేందర్, ధరణి మధు,మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి నాయకులు జంగంపేట కాంత్ రెడ్డి ,పొడవు శ్రీనివాస్ ,విట్టలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

### ★మండలంలో 748 విద్యార్థులకు 2 గైర్హాజరు



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 14): పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయినాయి. శనివారం ప్రారంభమైన పది పరీక్షలు మండలంలో 748 విద్యార్థులకు 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. 748 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 746 మంది విద్యార్థులు మాత్రమే హజరు అయినారని, నోబుల్ హైస్కూల్‌లో ఒకరు, మోడల్ స్కూల్ -బి సెంటర్‌లో ఒకరు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి నర్సింహ తెలిపారు.పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

### ★ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 14)ః పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబందించి జెడ్పి బాయ్స్ వికారాబాద్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు, బయటి వ్యక్తుల ప్రవేశంపై నిషేధం, సిసి టివి కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి కఠిన చర్యలను పాటించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, డెస్కులు, సరైన వెలుతురు ఉండేలా చూడాలని...వేసవి తీవ్రత కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి తదితరులు ఉన్నారు.

## పెళ్లి నిరాకరించిందని యువతికి ఎయిడ్స్ రక్తం ఇంజెక్షన్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 14)ః పెళ్లి చేసుకోనని చెప్పిన యువతిపై కక్ష పెంచుకున్న వరుసకు మేనబావ దారుణానికి పాల్పడ్డాడు. ఎయిడ్స్ సోకిన రక్తంతో ఉన్న ఇంజెక్షన్‌ను బలవంతంగా ఎక్కించిన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్ పరిధిలో సంచలనం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం డివిజన్ అన్నోజిగూడలోని రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన కె.మనోహర్ (25) నగరంలోని ఓ ట్రాన్స్‌పోర్ట్ సంస్థలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు.సమీప బంధువైన యువతితో గత ఏడాది సెప్టెంబర్‌లో వివాహం నిశ్చయమైంది. అయితే మనోహర్‌కు ఎయిడ్స్ వ్యాధి ఉందని తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు పెళ్లిని రద్దు చేశారు. దీంతో ఆగ్రహం చెందిన మనోహర్ యువతిని పెళ్లి చేసుకోవాలని పలుమార్లు ఒత్తిడి చేశాడు. ఈ నెల 11న తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో యువతి ఇంటికి వెళ్లి మరోసారి పెళ్లి విషయమై వాగ్వాదానికి దిగాడు. యువతి తిరస్కరించడంతో ఆగ్రహానికి లోనైన మనోహర్ ముందుగా తెచ్చుకున్న ఎయిడ్స్ సోకిన రక్తంతో ఉన్న ఇంజెక్షన్‌ను ఆమెకు బలవంతంగా ఎక్కించి అక్కడి నుంచి పరారయ్యాడు. తరువాతి రోజు యువతికి జ్వరం రావడంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించగా చేతిపై ఇంజెక్షన్ గుర్తులు కనిపించడంతో వివరాలు అడగగా యువతి జరిగిన విషయం తెలిపింది. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడు మనోహర్‌ను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో మనోహర్ తల్లిదండ్రులకూ ఎయిడ్స్ ఉన్నట్లు, అదే వ్యాధితో అతని తండ్రి మృతిచెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని శనివారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజు వర్మ తెలిపారు.

# ఎస్‌సీ యువత ఆర్థిక పురోగతికి యాక్షన్ ప్లాన్

- ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ యూనిట్లకు భారీ సబ్సిడీ
- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్




(ఫైల్ ఫోటో)

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 14):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతిని పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025- 26 కింద పలు పథకాలను అమలు చేస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) కె. బాబు మోసెస్ ఒక ప్రకటన లో శనివారం తెలిపారు. ఈ పథకం కింద రూ.1 లక్ష వరకు విలువ గల ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు 90 శాతం సబ్సిడీతో, రూ.3 లక్షల విలువ గల ఎలక్ట్రికల్ త్రిచక్ర ఆటోలు (ప్యాసింజర్/గూడ్స్) 70 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ యూనిట్లు (రూ.5 లక్షల వరకు 60 శాతం సబ్సిడీ) లోన్ పద్ధతిలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి సంబంధిత పథకాల కోసం 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కల అభ్యర్థులు, భూసంబంధ/ వ్యవసాయ మరియు సోలార్ పరికరాల పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు కల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

అభ్యర్థుల వార్షిక ఆదాయం పట్టణ లేదా మున్సిపాలిటీ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదని స్పష్టం చేశారు. అభ్యర్థులు మీ సేవ ద్వారా పొందిన కుల ధృవపత్రం, ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డుకలిగి ఉండి దారిద్ర రేఖకు దిగువన ఉండాలని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు టీఎస్ ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియ మార్చి 17 నుంచి మార్చి 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్‌సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, లేదా 040-24020610 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్ తెలిపారు.

# వైభవంగా సాగిన రామలింగేశ్వర స్వామి రథోత్సవం



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 14):** కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున నిర్వహించిన మహా రథోత్సవం భక్తి పరవశంతో ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం స్వామివారిని అలంకరించిన మహారథంపై ప్రతిష్ఠించి తీసుకువచ్చారు. రథోత్సవాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం పూలతో అలంకరించగా, భక్తుల హర హర మహాదేవ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. రథాన్ని ముందుకు లాగేందుకు భక్తులు పోటీ పడుతూ భక్తి భావంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చారు. రథోత్సవాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కూడా కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ రథోత్సవం సందర్భంగా పాంబండ పై పండుగ వాతావరణం నెలకొని, భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం ప్రత్యేకంగా కనిపించింది.

## రంజాన్‌కు ప్రత్యేక సెలవులు ప్రకటించాలి

- మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొహ్మద్ వసీమ్




**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 14):** ముస్లింల అత్యంత పవిత్ర పండగ రంజాన్ (ఈద్ -ఉల్ -ఫిత ర్) సందర్భంగా ప్రభుత్వం 5 రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించాలని మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొహ్మద్ వసీమ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించి రంజాన్ పండగను తమ కుటుంబ సభ్యులతో కలిసి సొంత గ్రామాల్లో జరుపుకోవాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా నగరాల్లో నివసిస్తున్న వేలాది మంది ముస్లింలు రంజాన్ పండగను జరుపుకునేందుకు తమ సొంత గ్రామాలకు వెళ్లాల్సి ఉంటుందని, ఒక రోజు సెలవుతో ఇది సాధ్యం కాదన్నారు. దసరా, సంక్రాంతి పండగల సందర్భంగా సెలవులు ఇచ్చినట్లే రంజాన్ పండగకు ముందు రెండు రోజులు, పండగ తర్వాత రెండు రోజులు కలిపి మొత్తం ఐదు రోజులు సెలవులను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసే పేద, మధ్య తరగతి కార్మికులు, ఉద్యోగులకు ఈ సెలవులు ఎంతో దోహదపడతాయన్నారు. అదే విధంగా గంగా, జమున తహజీబ్ సంప్రదాయా నికి అనుగుణంగా అందరికీ సమాన గౌరవం ఇవ్వడం అవసరమని, మైనారిటీల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులను జారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మొహ్మద్ ముస్తఫా ఉన్నారు.

## నేడు మారేపల్లిలో ఆర్య మైసమ్మ జాతర

- అన్ని ఏర్పాట్లు పూర్తి





**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి - 15):** నేడు (అదివారం) వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల తాండూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై మారేపల్లి గ్రామ శివారులోని మిని ఆర్యమైసమ్మ జాతర నిర్వహించడం జరుగుతు ందని గ్రామ ప్రజలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటలకు అమ్మ వారికి అభిషేకం, 11-00లకు అన్నధానం, సాయ ంత్రం 4గంటలకు అమ్మ వారికి బోనాలు తీయడం జరుగుతుందన్నారు. అందుకు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గోని అమ్మ వారి జాతరను విజయవంతం చేయాలని కొరారు. ప్రతి ఏటా అమ్మ వారికి జాతరతో పాటు బోనాలు నిర్వహించటం జరుగుతుందన్నారు.మారేపల్లి గ్రామ ప్రజలలతో పాటు తాండూరు, పెద్దేముల్, జనగాం, గాజీపూర్, బుద్దారం, ఓగ్లాపూర్, ఇందోల్, కోటపల్లి, అన్నసాగర్, నాగసముందర్‌తో పాటు మంబాపూర్ తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భకుతులు పాల్గోనటం జరుగుతుందన్నారు.

## బి.టీ రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ టీ.అనంతయ్య



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 14):** దోమ మండల పరిధిలో ని బాస్ పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రానీమ్మోహన్ రెడ్డి సహకారంతో బాస్ పల్లి నుండి బాస్ పల్లి తండా వరకు మంజూరైన 1 కోటి 30 లక్షల బి. టీ రోడ్డు పనులను పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా శనివారం నాడు గ్రామ సర్పంచ్ అనంతయ్య , ఉప సర్పంచ్ మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రవి , ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, కృష్ణయ్య, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

- ఎస్ఐ రమేష్ కుమార్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 14):** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ ప్రజలకు సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, మోటార్ సైకిల్ పై ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని తెలిపారు. డ్రైవర్‌తో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉండాలని, వాహనాల్లో సామర్థ్యానికి మించి సరుకులు లేదా ప్రయాణికులను తీసుకెళ్లకూడదని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మొగులయ్య, తదితరులు ఉన్నారు.

## గోవధ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

- ఏప్రిల్ 27న దీక్షకు పిలుపు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 14):** కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలోని శివరామలింగేశ్వర గోశాలను గోమాత గౌరవ ప్రచార కమిటీ సభ్యులు ధర్మోజి హేమంత్ మరియు గోశాల సభ్యులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్ సందర్శించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న గోమాత గౌరవ ప్రచారంలో భాగంగా ఈ సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గోవధ నిషేధ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆవులను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాటికి ఉపయోగించే వాహనాలను శాశ్వతంగా జప్తు చేయాలని కోరారు. గోవుల సంరక్షణకు ప్రభుత్వం మరింత సహకారం అందించాలని తెలిపారు. అలాగే ఏప్రిల్ 27వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మోజి రిషి స్వామి, చీపిరి రాములు, లేగల బాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ప్రజల విశ్వాసమే బీజేపీ బలం: నేతలు

**- మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీకి బలమైన ఊపు**
**- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంటేరు నరసింహా రెడ్డి తో పలువురు బీజేపీలో చేరిక**
**-రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సమక్షంలో చేరిక**







బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 14):మహేశ్వరం నియోజకవర్గ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్‌కు చెందిన సీనియర్ నాయకుడు, కాలనీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నరసింహా రెడ్డి తో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు భారతీయ జనతా పార్టీలో చేరారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పార్టీ కండువా కప్పి వారిని బీజేపీలోకి ఆహ్వానించారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బడంగ్‌పేట్ సర్కిల్ జిల్లెలగూడ డివిజన్ కు చెందిన ఫెడరేషన్ సభ్యులు, వివిధ కాలనీల ప్రతినిధులు కూడా ఆయనతో కలిసి బీజేపీలో చేరడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ చేరిక కార్యక్రమం బీజేపీ క్లస్టర్2 అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశవ్యాప్తంగా ప్రజల్లో అపార విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ రాజీలేని పోరాటం చేస్తున్నందున ప్రజలు పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తున్న పార్టీగా బీజేపీ గుర్తింపు పొందిందని ఆయన చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం శుభ పరిణామమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ మరింత బలంగా ఎదిగి తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వీఎస్ సుభాష్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, క్లస్టర్1 అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్ కీసర హరినాథ్ రెడ్డి, గౌరీ శంకర్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి సిద్దాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, మహిళా మోర్చా నాయకురాలు రజిని తదితరులు పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఈ చేరికలతో బీజేపీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులకు ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతల ఆశీస్సులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 14): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి మిట్టపల్లి అంజయ్యగుప్త, సునంద దంపతుల కుమారుడు సాహస్ వివాహం శనివారం పెద్దఅంబర్‌పేట్ సమీపంలోని ఫంక్షన్‌హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలిండియా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, తనతో పాటు కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, మాడ్గుల మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భగవాన్‌రెడ్డి వివిధ మండలాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించినట్లు ఆయన వివరించారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

**సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య**



షాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 14)ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం గ్రామంలోని నర్సరీ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విధిగా ప్రతి ఒక్కరూ 6 మొక్కలు నాటాలని చెప్పారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ ఉపయోగపడేలా మొక్కల కోసం నారు తీసుకువచ్చినట్లు చెప్పారు. గ్రామంలోని నర్సరీ లో పనిచేసే వ్యక్తులకు పలు సూచనలు చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య,ఉప సర్పంచ్ గణపురం ప్రభాకర్, వార్డు సభ్యులు జయమ్మ, బొగ్గుల సత్తయ్య, పి. స్వప్న, నాయకులు కుమ్మరి శివ రాములు, చీమల వెంకటయ్య, పి. అంజిరెడ్డి,పి.యాదయ్య,ఎం.నర్సింలు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఫయాజ్,టీఏ అనిత తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ ను అభినందించిన ఎంపీఓ నాసరయ్య మధ్యాహ్న సమయంలో సంకేపల్లిగూడ నర్సరీ ని మండల పంచాయతీ అధికారి నాసరయ్య సందర్శించారు. నర్సరీ రిజిష్టర్ ను పరిశీలించారు. నర్సరీ నిర్వహణ బాగుందని సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య ను అభినందించారు. తడి చెత్త ద్వారా సేంద్రీయ ఎరువు తయారీ కేంద్రం వద్ద ఎరువు తయారు చేయాలని సర్పంచ్ కు సూచించారు.

**నేడు చౌదరి గూడెం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం : ఏ. ఈ. నర్సింలు**

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:14): నేడు చౌదరి గూడెం లో నీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామా లు చౌదరి గూడెం, ఇంద్రా నగర్, గుబ్బం పల్లి, పద్మా రం, బోయ గూడ, లక్ష్మి దేవి పల్లి, జిల్లేడు, ఎలుక గూడెం తదితర గ్రామాల రైతులు, వినియోగదారులు సహకరించగలరు అని ఏ. ఈ. నర్సింలు కోరారు. ఆదివారం నాడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా జరుగదని ఆయన తెలిపారు. సబ్ స్టేషన్ లో మేయింటేనెన్స్ పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. కావునా రైతులు, వినియోగదారులు సహకరించగలరు అని ఆయన కోరారు.

# బడంగ్‌పేట్‌లో ఈవెస్ట్ సేకరణ ప్రత్యేక డ్రైవ్

**▶▶ ప్రజా పాలనప్రణాళిక ప్రగతి 99 కార్యక్రమం**

**▶▶ జిహెచ్ఎంసి చర్యలు పర్యావరణ పరిరక్షణకు ప్రజల సహకారం కోరిన అధికారులు**




బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి14):జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజా పాలనప్రణాళిక ప్రగతి 99 కార్యచరణ కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్‌లో ఈవెస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని 61వ డివిజన్‌లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ఈవెస్ట్ సేకరణ కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజల ఇళ్లలో ఉపయోగం లేని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ సామగ్రిని స్వీకరించి సేకరించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అభినయ్ కుమార్, ఎస్‌డబ్ల్యూఎం ఏఈ గంగ ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలను రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో పడేయకుండా, జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన ఈవెస్ట్ సేకరణ కేంద్రాలకు అందజే యాలని ప్రజలకు సూచించారు. ఈ విధంగా ఈవెస్ట్‌ను సక్రమంగా సేకరించి రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, ప్రకృతిని కాపాడవచ్చని వారు పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి తమ ఇళ్లలో ఉన్న పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరణ కేంద్రాలకు అందజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

**ప్రజల ఇబ్బందులు తెలుసుకుని అధికారులకు సూచనలు:మాజీ కార్పొరేటర్ సౌందర్య విజయ్**



బాలాపూర్,మేజర్ న్యూస్ (మార్చి 14): జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో ఉన్న ప్రశాంతి నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిశీలించేందుకు మాజీ కార్పొరేటర్ సౌందర్య విజయ్ పర్యటించారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా కాలనీలో గల పలు ప్రాంతాలను పరిశీలించిన ఆమె, మురుగు నీటి సమస్య, డ్రైనేజ్ పనులు, రోడ్ల పరిస్థితి వంటి అంశాలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కాలనీలోని పలు సమస్యలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని గుర్తించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆమె కోరారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు విజ్ఞప్తితో కోరారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాము ఎప్పుడూ ప్రజలతోనే ఉంటామని సౌందర్య విజయ్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొని తమ సమస్యలను మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారనీ అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి మొదటి పరీక్ష

షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 14)షాబాద్ మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు నిర్వహించిన తెలుగు పరీక్ష ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తయింది. మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాలలో మొత్తం 729 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 727 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, ఇద్దరు మాత్రమే గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే చేయబడినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో పరీక్షలను నిర్వహించామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన వివరించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా విద్యాశాఖ అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఆశా వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం


- సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే హామీ



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 14):** గత రెండు దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు సరైన వేతనాలు, సదుపాయాలు కల్పించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ వారికి తగిన వేతనం, అవసరమైన సౌకర్యాలు లభించడం లేదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కనీస వేతనం కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి తగిన స్పందన లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్, ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకులు పద్మ, వసంత, మమత, సునీత, సునంద, తులసి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యం

- మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో చెత్త శుభ్రపరిచిన మున్సిపల్ బృందం




**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 14):** పరిశుభ్రత పాటించడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. 13, 14, 15 వార్డులు (జగన్ గూడ), 20, 24 వార్డులు (కేశవరం), 22, 23 వార్డులు (అద్రాస్ పల్లి) ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి చైర్మన్ జాం రవి చెత్తను శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం నిర్వహించి వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అజయ్ కుమార్, పులి ప్రభాకర్, నీరజ్ గౌడ్, నవీన్ నాయక్, మేనేజర్ ఉష, శానిటరీ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, నాయకులు చిన్నలచ్చ శ్రీనివాస్ గౌడ్, భూమేష్ గౌడ్, దత్తు గౌడ్, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ వేస్ట్‌పై ప్రజల్లో చైతన్యం అవసరం

- డిప్యూటీ కమిషనర్ వాణి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 14):** ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ-వేస్ట్) పర్యావరణానికి పెద్ద సవాలుగా మారుతున్న నేపథ్యంలో వాటి నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ.వాణి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్‌కేసర్ సర్కిల్‌లో శనివారం ఈ వేస్ట్ మెగా డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోచారం డివిజన్ అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ... పాడైన సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, బ్యాటరీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయాలని సూచించారు. ఈ మెగా డ్రైవ్‌లో యువ ఎకో మేనేజ్మెంట్ సంస్థ ప్రతినిధులు పాల్గొని సేకరించిన ఈ- వేస్ట్‌ను సురక్షితంగా తరలించే బాధ్యతను తీసుకున్నారు. అన్నోజిగూడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళా సంఘాల ఆర్‌పీలు ఉత్సాహంగా పాల్గొని తమ ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం నాటికి మొక్కలు సిద్ధంగా ఉండాలి

- చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి
- కమిషనర్ చంద్రశేఖర్




పారిశుద్ధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న చైర్ పర్సన్ శిరీష కృష్ణారెడ్డి

**శామీర్ పేట,మేజర్ న్యూస్ (మార్చి14):** వర్షాకాలం నాటికి మొక్కలు సిద్ధంగా ఉండాలని అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్ లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం అలియాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు (మురహరి పల్లి)లో ఉన్న నర్సరీ లోని పిచ్చి మొక్కలు తొలగించి, వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి నర్సరీని సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు.



నర్సరీలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్, చైర్ పర్సన్ శిరీష

అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు హనుమాన్ దాస్, గరకల దీపిక, ఎల్లు దీపిక వరప్రసాద్ రెడ్డి, యూసఫ్ బాబా, వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి
- రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని పిలుపు



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 14):** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ శామీర్ పేట డివిజన్ తూముకుంటలో ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రతి పండుగను సామరస్య వాతావరణంలో, శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మసీదు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ బాబా, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజనాల శ్రీధర్ రెడ్డి, మసీదు కమిటీ సభ్యులు మహమ్మద్ ఆమజాద్ ఖాన్, అఫ్సర్ బేగ్, షేక్ నవాజ్, అన్వర్ బేగ్, మున్వర్ బేగ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ముస్లిం సోదర సోదరీమణులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.



# ప్రత్యేక వైద్య శిబిరం - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్

**కుల్చర్ల, మేజర్ న్యూస్ (మార్చి 14):** కుల్చర్ల మండల ప్రజలు ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డా. కిరణ్ కుమార్ గౌడ్ కోరారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ప్రసూతి మరియు గైనకాలజీ, చిన్నపిల్లల వైద్యం, దంత సమస్యలు, కళ్ల సంబంధిత వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.